# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# ఖమ్మం

బుధవారం 1 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 1, 2023

KHAMMAM




ఇల్లెందులో సీఎం సభా ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, మాలోత్ కవిత, మహబూబాబాద్ జడ్పీ చైర్మన్ అంగోత్ బిందు, ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ





కల్లూరు : సీఎం బహిరంగ సభా వేదికను పరిశీలిస్తున్న ఎంపీ బండి పార్థసారథిరెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

## నేడు ఉమ్మడి జిల్లాకు

8

# గులాబీ బాస్

- సత్తుపల్లి, ఇల్లెందు నియోజకవర్గాల్లో సీఎం కేసీఆర్ బహిరంగ సభలు
- ప్రజా ఆశీర్వాద సభల్లో ప్రసంగించనున్న ముఖ్యమంత్రి
- రెండు సభల ఏర్పాట్లు పూర్తి
- స్వచ్ఛందంగా తరలేందుకు సిద్ధమైన ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు
- గులాబీమయమైన సభా ప్రాంగణాలు

బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ బుధవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాకు రానున్నారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు నియోజకవర్గంలో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభలకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించనున్నారు. మధ్యాహ్నం ఒంటిగంటకు సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరులో, మధ్యాహ్నం 2 గంటలకు ఇల్లెందు మండలం బొజ్జాయిగూడెంలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొననున్నారు. సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య, ఇల్లెందు బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్‌కు మద్దతుగా గులాబీ బాస్ ప్రసంగించనున్నారు. సభల నిర్వహణ ఏర్పాట్లు పూర్తికాగా.. భారీగా జనసమీకరణ చేయనున్నారు. ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సిద్ధమయ్యారు. కల్లూరులో సభా ఏర్పాట్లను సత్తుపల్లి అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య, ఎమ్మెల్సీ తాతా మధు, ఎంపీ బండి పార్థసారథిరెడ్డి పరిశీలించారు. ఇల్లెందులో మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, కవిత, ఇల్లెందు అభ్యర్థి హరిప్రియ సభా ఏర్పాట్లను పరిశీలించారు. సీఎం రాక సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ తోరణాలు, ఫ్లెక్సీలు, కటౌట్లతో ఆయా ప్రాంతాలు గులాబీమయమయ్యాయి.

- ఖమ్మం, అక్టోబర్ 31
(నమస్తే తెలంగాణ ప్రతినిధి)

# అభివృద్ధికి, అహంకారానికి మధ్యే పోటీ

8వ పేజీలో

- ఎటువైపు నిలవాలో ఖమ్మం నియోజకవర్గ ప్రజలకు తెలుసు
- కాంగ్రెస్ అభ్యర్థి 'తుమ్మల' దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు
- నేను చేసిన అభివృద్ధిని తాను చేసినట్లుగా చెప్పకోవడం సిగ్గుచేటు
- ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్



మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

అభివృద్ధి పథంలో సత్తుపల్లి నియోజకవర్గం

- సత్తుపల్లికే తలమానికంగా 100 పడకల ఆసుపత్రి
- విద్యాభివృద్ధి కోసం పాలిటెక్నిక్, నర్సింగ్ కళాశాలలు
- బుగ్గపాడులో రూ.150 కోట్లతో ఫుడ్‌పార్కు నిర్మాణం

4వ పేజీలో





# అడుగడుగునా ప్రగతి

ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న సత్తుపల్లి నియోజకవర్గం.. స్వరాష్ట్రంలో తన రూపురేఖలు మార్చుకున్నది. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ మిగతా నియోజకవర్గాలకు ఆదర్శంగా నిలిచింది. ఆస్పత్రులను అప్‌గ్రేడ్ చేస్తూ.. కొత్త దవాఖానలకు భవనాలు నిర్మిస్తున్న తెలంగాణ ప్రభుత్వం పట్టణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టింది. సాగు భూములను సస్యశ్యామలం చేసేందుకు చేపట్టిన సీతారామ కెనాల్ పనులు చివరి దశకు చేరాయి. మన ఊరు–మన బడి కింద పాఠశాలలను ఆధునీకరించడంతోపాటు రహదారులు, కల్వర్టులు, వంతెనలు నిర్మించి అభివృద్ధిని కళ్ల ముందుంచింది.

– సత్తుపల్లి, అక్టోబర్ 31